# SSC PUBLIC EXAMS T.S – 2020
## Model Paper – II

Sub: తెలుగు ప్రథమభాష | తెలుగు–2 | Time:2.45 | Marks: 40

పార్టు –ఎ 20 మార్కులు

**1. అవగాహన– ప్రతిస్పందన ( చదవడం–అవగాహన చేసుకోవడం)**

**అ) క్రింద పేరాను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5X1=5

అంత:పురానికి తిరిగి వెళ్లినా అవమాన భారం రావణుణ్ణి ఒక చోట కూర్చోనీయడం లేదు. కుంభకర్ణుని నిద్ర లేపమన్నాడు. రావణుడు అతికష్టం మీద ఆ పని సాధ్యమయింది. రాక్షసులకు కుంభకర్ణునికి 6నెలలు నిద్ర ఒక రోజు భోజనం (అందుకే "కుంభకర్ణనిద్ర" అనేది ఒక జాతీయంగా భాషలోకి వచ్చింది) కుంభకర్ణుడే రావణుణ్ణి సమీపించాడు. జరిగిందంతా చెప్పాడు. రావణుడు తెలివిగలవాడు జరిగిన దానిని గూర్చి ఆలోచించరు అన్నాడు. కుంభకర్ణుడు తనకు సహాయపడమని కుంభకర్ణుని కోరాడు. రావణుడు ఆపదల పాలైన వానిని ఆదుకొనేవాడే నిజమైన మిత్రుడు.

1. ఎవరు అవమానభారంతో ఉన్నారు?
2. "కుంభకర్ణనిద్ర" అనే జాతీయం ఎందుకు వచ్చింది?
3. ఈ పేరాలో ఎవరు ఎవరిని సహాయం కోరారు?
4. రావణుడు ఎక్కడికి తిరిగి వెళ్లాడు?
5. నిజమైన మిత్రుడు ఎలా ఉంటాడు?

**ఆ) క్రింది పేరాను చదవండి. ఐదు ముఖ్యాంశాలను రాయండి.** 5X1=5

మహాత్ముడి అకాల మరణవార్త అకస్మాత్తుగా షోయాబు విన్నాడు. నిర్ఘాంతపడ్డాడు. ఇంట తన గదిలో వెక్కివెక్కి యేదుస్తున్నాడు. బలమైన అతని శరీరం దు:ఖావేశంతో వణికి పోవుచున్నది. నోరు పెకలటం లేదా తనకి, ఇంతలో తన తల్లి వచ్చి నాయన ఏడవకుము. ఆయన మహాత్ముడు అతనికి అంతా సమానమే. చావు బ్రతుకుల్లో ఆయనకు భేధం లేదు. హిందూ, ముస్లింలలో సోదర భావాన్ని పెంపొందించుటకై ఆయన మహోత్కృష్టమైన సేవ చేశాడు. నీవు దు:ఖించుట మానుము, నాయనా? ఏది ఒక సారి నవ్వుము అని దీనంగా బ్రతిమాలుతున్న తన తల్లిని జూసిషోయబుల్లాఖానుడు అమ్మా! రేపు నీ కొడుకు స్వాతంత్ర్యము కొరకు బలైతేనీవు దు:ఖించవా అని అడిగినాడు.

1. ఎవరి మరణ వార్త విని ఎవరు నిర్ఘాంత పోయారు?
2. హిందూ, ముస్లింలలో సోదర భావం కోసం కృషి చేసిందెవరు?
3. చావు బ్రతుకుల్లో తేడా లేనిది ఎవరికి?
4. దు:ఖావేశంతో వణుకుతున్నది ఎవరు?
5. పై పేరాకు శీర్షిక పెట్టండి?

**ఇ) క్రింద వాటిలో ఎదైన ఒక పద్యాన్ని పాద భాగం లేకుండా పూరించి భావం రాయండి?** 1X5=5

కారే రాజులు ...................................................... భార్గవా !

(లేదా)

తెలంగాణా .......................................... తెల్లుజోదుల్ బళా!

**ఈ) క్రింద గేయాన్ని చదవి, ఐదు ప్రశ్నలు తయారు చేయండి?**

కమలములు నీట బాసిన
కమలాప్తుని రశ్మిసోకి కదులిన భంగిన్
తమతమ నెలవులు దప్పిన
తమ మిత్రులె శత్రువులగుట తథ్యము సుమతీ

1. సుమతీ అర్థం ............................
2. .............................. కోల్పోతే శత్రువులతారు.
3. కమలములు ............................ బాసిన వాడిపోతాయి.
4. కమలాప్తుడు .......................... ఎవరు.
5. పై పద్యము ........................ కవి రాశాడు.

| పార్టు –బి | 20X1/2=10 |
|---|---|

1. భాషాంశాలు (పదజాలం)

అ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1. వస తాగిన పిట్ట:..................................................
2. గొంతు వినిపించు:..............................................

ఆ) కింది పదాలను అర్థాలను గుర్తించి సరైన గుర్తును బ్రాకెట్లో రాయండి.

3. ఇంటి పనులు చేయడానికి మేము వోనమాలి పెట్టుకోలేదు. ( )
   అ) వంట మనిషి ఆ) ఆడ మనిషి ఇ) పని పనిషి ఈ) దాసి
4. పిల్లలు మీఁటెండలో బయటకు వెళ్లకూడదు. ( )
   అ) మధ్యాహ్నం ఎండ ఆ) ఉదయకాలం ఎండ ఇ) తీక్షణమైన ఎండ ఈ) సాయంకాలం ఎండ
5. వీక్షించు=...................... అను పదము అర్థము. ( )
   అ) చూచు ఆ) వినుట ఇ) వెళ్ళుట ఈ) పోవుట
6. పాపాత్ములకు నిరయం తప్పదు. ( )
   అ) స్వర్గం ఆ) జైలు ఇ) నరకం ఈ) శిక్ష
7. "ఇల్లు, గృహం" ఏ పదానికి చెందిన పర్యాయ పదంలో గుర్తించండి. ( )
   అ) గుడి ఆ) బడి ఇ) ఆలయం ఈ) భూవి
8. రుద్రమదేవి కృపాణంతో యుద్ధం చేసింది. గీత గీసిన పదానికి పర్యాపదాలు ( )
   అ) కత్తి, అసి ఆ) కత్తి, కసి ఇ) కృప, కత్తి ఈ) వసి, చాకు
9. ఉన్నతి పదానికి సరిపడని పదాన్ని గుర్తించండి. ( )
   అ) వికాసం ఆ) అభివృద్ధి ఇ) మొత్తం ఈ) ప్రగతి
10. "రాజు" పదానికి నానార్థాలు గుర్తించండి. ( )
    అ) రాజు, రోజే ఆ) ప్రభువు, ఇంద్రుడు ఇ) రాజు, రాణి ఈ) పండితుడు, హరి
11. "సంపద, లక్ష్మి" ఏ పదానికి చెందని నానార్థాలు గుర్తించండి. ( )
    అ) స్త్రీ ఆ) ధనము ఇ) సిరి ఈ) గిరి
12. "పారాశర్యుండు" పదానికి చెందని నానార్థాలు గుర్తించండి. ( )
    అ) వ్యాసుడు, బాదరాయణుడు ఆ) సాత్యవతేయుడు, కృష్ణద్వైపాయనుడు ఇ) ప్రభువు, చంద్రుడు ఈ) వ్యాసుడు, సాత్యవతేయుడు
13. "బ్రహ్మ"నకు వికృతిని గుర్తిచండి. ( )
    అ) బొమ్మ ఆ) కొమ్మ ఇ) బమ్మ ఈ) ధమ్మము
14. తూర్పు దైస ఎర్రబడింది. గీతగీసిన పదానికి పదానాకి ప్రకృతి పదం ఏది. ( )
    అ) దిక్కు ఆ) దిశ ఇ) దిగులు ఈ) దీశా
15. మా అత్తయ్య శిఖలో పూలు పెట్టుకుంది. వికృతి పదం గుర్తించండి. ( )
    అ) సిగ ఆ) జయ ఇ) సిగె ఈ) తల
16. "స్త్రీ" పదానికి ప్రకృతి పదం గుర్తించండి. ( )
    అ) స్త్రీ ఆ) ఇస్త్రీ ఇ) ఇంతి ఈ) మహిళ
17. "మూడు కన్నులు" కలవాడు వ్యుత్పత్తి పదంను గుర్తించుము. ( )
    అ) త్రినేత్రుడు ఆ) త్రికన్నులు ఇ) ముక్కన్ను ఈ) ముక్కంటి
18. "విష్ణువే" పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి. ( )
    అ) విశ్వమంతా వ్యాపించి ఉన్నవాడు. ఆ) విశ్వంలో ఉండువాడు ఇ) అక్ష్మీతో నివసించేవాడు ఈ) దేవతలకు రాజు